# విప్లవకారులు

బానిసగూడెంలో బయటపడ్డ గోజుల్లో - విషం కక్కుతున్న నల్లత్రాచు వేసిన కాటుకు కళ్ళు చెదిరి, వేసినపాదం వేసినట్టుగానేవుంచి...మూడో కన్ను సగం తెరచిన త్రిమూర్తులలో ఒకడైన శంకరుని భంగిమలో—ముందుకు పోదామా వద్దా అని గింజాటన పడుతూ. చంద్రుడివంటివాడు తన నెందుకు పిలుస్తున్నట్టు అని మహానందపడి. శూన్యాన్ని పులుముకున్న చిక్కటి చీకటిలోకి దూసుకుపోయినాడు—కాదు దూసుకు పోయినారు. చూపుమేర దూరంలో ముగ్గురు కనపడీ కనపడనట్టుగా వున్నారు. ఊరి పొలిమేరలు దాటిందీ లేందీ కనపడలేదు.

గూడెంలో ప్రజలు నాలికలు కొరుక్కున్నారు.

పుట్టుకతోనే పుట్టతేనెతప్ప మరోటి ఎరుగని గూడెం లోని పసిపిల్లలకు మద మాత్సర్యాలంటే యేమిటో మనం చెప్పాలి.

ఈర్ష్యలూ, ద్వేషాలూ గూడెంలోని అమాయకపు తల్లులకి లేవు. శీలానికీ మనస్తత్వానికీ మంచిదనానికీ...ఆ చేరడేసికళ్ళతో చూస్తున్న తల్లులనే తలచుకోవాలి.

బద్ధవిరోధులూ. సూర్యుడూ. చంద్రుడూ. ఆ గూడెంలోతప్ప మరోచోట అంత యెక్కువగా సంచారం

దెయ్యాలు గూడెం బానిసగూడెమైనా వాళ్ళ కెందుకో అంత ప్రేమ!!

అంతకు ముందు కులం గోత్రంతో నిమిత్తంలేని గూడెంలో- అది బానిస గూడెమయేటప్పటికి. అభిప్రాయ భేదాలూ మాట పట్టింపులూ అప్పుడే వచ్చినయి. ఆ వచ్చిన అభిప్రాయ భేధాలే...పునాదులై. పారిన మనుష్య రక్తంలో నాటుకుపోయి. పీకినా రాకుండా. పెట్టిన కోటగోడలవలె. నక్షత్రాలని అందుకుంటూ దూరాన కనపడుతున్న సముద్రంలోకి వంగి చూస్తున్నయి.

ఇప్పుడు!

గూడెం బానిసగూడెం.

గూడెంలోని మనుష్యులు బానిసలు.

బానిసలు చేసేపని బానిసత్వము.

గూడెంలో పంట కొచ్చిన ఆహారం చేతి దాకా వస్తుంది.

కాని నోటిదాకా రాదు.

గూడెం నానాటికి క్షీణించిపోతున్నది.

గూడెంలో మనుషులు కొంతమంది చచ్చిపోతున్నారు.

ఇంకా ముందు యేమవుతుందో—

ఇవి గూడెంలో ఒకరిద్దరు అనుకున్న మాటలు.

వాళ్ళ కళ్ళు చెమ్మగిలినాయి.

ఇది సహించలేం అని ఉద్రేకం కలవాళ్ళు వాళ్ళల్లో

వాళ్ళు అనుకుని నైరాశ్యం భుజిస్తూ నెట్టుకుపోతున్నారు. ముందుకు పోతున్న రథ చక్రాల్ని.

ఎన్నడూలేంది బానిసగూడెంలో వున్నట్లుండి కల్లోలం బయలుదేరింది. పసిపిల్లలు పాలు త్రాగక కెవ్వుమని యేడుస్తున్నారు. ఏ విధాన లాలించినా ఊరుకోరు— ఏమిటో కావాల్ట వాళ్ళకి దానికోసం చాలీ చాలని చేతుల్ని చాచుతూ. అందుకుంటామా అందుకోలేమా అన్నట్టు వున్నారు.

గూడెంలోని ప్రజలకు చదువు సంధ్యలు ఎంతబాగా అబ్బకపోయినా మనం బానిసలుగా యెందుకుండాలి. అనుకునేంత జ్ఞానం వచ్చింది.

అమ్మో బాబోయ్ పొంగి పొర్లి వస్తూన్న వాళ్ళల్లోని వుద్రేకం కట్టలు తెంచుకొని ఈ పరిధిలేని బ్రహ్మాండానికి పునాదులు కదిలించి వూగిస్తుందని గూడెం దయ్యం వేషం వేసుకుని జుట్టు విరియబోసుకుని అరుస్తున్నట్టుగా వుంది. రండి- రండి - అని చేతులెత్తి పిలుస్తున్నది. గూడెంలోని అమాయకపు అమ్మలకి పీడ కలలు వచ్చి భూతాలూ పిశాచాలూ కన్పించినాయి. పసిపిల్లలు నిద్రపోవటం లేదు. పెద్దవాళ్ళు తికమక పడ్తున్నారు. ఏవిటి చెయ్యడం అని ఆకాశం విరుచుకు పడేటట్టుగా కాంక్రించి ఉరుముతున్నది. గూడెం వూగిపోతున్నది.

గూడెంలోని ప్రజలు కొంతమంది పస్తులుండి. ప్రాణాలు వదలలేక వదలిన రోజులూ వున్నయి.

బానిస గూడెంలో పెద్దబానిస దగ్గరకు తడబడుతున్న

అడుగుల్లో వెళ్ళారు. పెద్దబానిస చిరునవ్వు నవ్వి ఏదో చెవుల్లో వినపడీ వినపడనట్లు చెప్పాడు. పెద్దబానిసకు చేతు లెత్తి దణ్ణం పెట్టారు. వాళ్ళ ముఖాలలో ప్రసన్నత ఇప్పుడు కన్పిస్తున్నది.

గూడెంలో కన్పడని ఆ ముగ్గురి మనుషుల్ని గురించి ఇప్పటికీ అనుకుంటుంటారు ప్రజలు ... కొందరు గూడెంలో కన్పడకుండా వున్నారు వాళ్ళు అని అనుకుంటారు. గూడెం అంతా కుమిలిపోతున్నది

రక్తపాతం అక్కర్లేదని పెద్దబానిస సలహా...

మాటలు వస్తూన్న పసిపిల్లలు... గూడెంలో కన్పించ కుండా తిరుగుతున్న వాళ్ళ విషయం తెలుచుకుని. విప్లవ కారులు అని అంటున్నారు. వాళ్ళ కెవరు నేర్పారో!

ప సు ఫ

— —